

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 12-04-2026 | సంపుటి - 27 | సంచిక -320 | రూ : 4 | పేజీలు: 8




# ముఖ్యమంత్రి కుటుంబానిది రియల్ దందా

- అంబానీ జూ పార్కుకు రూ.6వేల కోట్ల భూములు
- ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ కుట్రలను చిత్తు చేశాం
- ఎన్నికల హామీలు మరిచిన ప్రభుత్వం : బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సన్మానసభలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో

## ఆ ఆర్టీవో కార్యాలయంలో
# రూ.180 కోట్ల బకాయిలు

- కొన్ని ఆఫీసుల్లో ఉద్యోగులుగా ప్రైవేటు వ్యక్తులు
- కానరాని సమయపాలన.. 10.30 గం.కు హాజరుశాతం సున్నా
- అగ్నిమాపక పరికరాల జాడ లేని పరిశ్రమలే అధికం
- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీల్లో వెల్లడి

2లో




# ఏపీలో 61 రోజుల చేపల వేట నిషేధం.. ఏప్రిల్ 15 నుంచి అమలు

2లో

## హర్మూజ్ జలసంధిని క్లియర్ చేస్తున్నాం
# ట్రంప్ కీలక ప్రకటన

- ఇరాన్‌తో యుద్ధం తర్వాత తొలిసారిగా హర్మూజ్ జలసంధిలోకి అమెరికా యుద్ధనౌకలు
- జలసంధిని క్లియర్ చేసే ప్రక్రియ ప్రారంభించామని ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్
- ఇరాన్‌కు సమాచారం ఇవ్వకుండానే అమెరికా నౌకల ప్రవేశం

2లో





## 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న
# ఆగ్నేయాసియా దేశాలు... కారణం ఇదే!

- దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్‌కు చెక్
- బ్రహ్మోస్ కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు
- అమెరికా భద్రతా హామీలపై సందేహాలు పెరగడంతో భారత్ వైపు చూస్తున్న దేశాలు
- భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణి కొనుగోలుకు ఇండోనేషియా నిర్ణయం
- ఇప్పటికే ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ అందించిన భారత్, వియత్నాంతోనూ చర్చలు

2లో

## ప్రపంచ ఉగ్రవాద సూచీలో
# ప్రథమస్థానం పాకిస్థాన్‌దే!

- గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ 2026లో పాకిస్థాన్‌కు అగ్రస్థానం
- గత ఏడాది ఉగ్రవాద దాడుల్లో 1,139 మంది మృతి
- వరుసగా ఆరో ఏడాదీ పాక్‌లో పెరిగిన ఉగ్రవాద హింస
- ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్‌లోనే అత్యధిక దాడులు
- ప్రభుత్వ వ్యూహాత్మక లోపాలే కారణమని నిపుణుల విశ్లేషణ

2లో



# నేడు తెలంగాణ ఇంటర్ రిజల్ట్స్.. వాట్సాప్ లో రిజల్ట్స్ ఎలా పొందాలంటే..!

- ఇంటర్ రిజల్ట్స్ విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చిన రాష్ట్ర ఐటీ శాఖ
- 'మీసేవ వాట్సాప్ చాట్‌బాట్' ద్వారా అందుబాటులో ఫలితాలు

2లో




## కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం
# కారుపై బోల్తా పడిన ట్యాంకర్.. న్యాయవాది మృతి

- ఎన్టీఆర్ జిల్లా కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- బ్రేకులు ఫెయిల్ కావడంతో కారుపై బోల్తా పడిన సిమెంట్ ట్యాంకర్
- ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు.. ఒకరు అక్కడికక్కడే మృతి
- క్రేన్ల సహాయంతో ట్యాంకర్‌ను తొలగించి మృతదేహాన్ని వెలికితీత
- ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు

2లో



# రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

*** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు, ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆరు రోజులపాటు ఇతర శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలకు జిల్లా ప్రజలు, వాహనదారులు భాగస్వాములు కావాలని కోరారు. స్వీయ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రతి ఏడాది ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని చెప్పారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎదుటి వారి ప్రాణాలతో పాటు, మన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. 13వ తేదీన రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని ప్రజలు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తామని, 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతా నియమాలకు




సంబంధించి స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ఇతర శాఖల అధికారులతో కలిసి అక్కడ మరమ్మత్తు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. 15న స్కూళ్ళు, కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం, 16న జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు, 17న ప్రమాదం జరిగిన ప్రదేశంలో చేయవలసిన ప్రధమ చికిత్స, స్పందించాల్సిన తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 18వ తేదీన ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించిన వాహనదారులకు జరిమానాలను విధించడం, ఆపై వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల నిర్వహించనున్నామని, జిల్లా వ్యాప్తంగా ఆరు రోజుల పాటు ఇతర శాఖల సమన్వయంతో యువత, ప్రజలు, వాహనదారులను చైతన్యపరిచే కార్యక్రమాలకు పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

## సప్తగిరి పాఠశాలలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు




ప్రజా స్ఫూర్తి ,నల్గొండ: నల్లగొండ పట్టణంలోని సప్తగిరి పాఠశాలలో శనివారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్& కరస్పాండెంట్ బొల్లం లింగయ్య యాదవ్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే కుల నిర్మూలన వ్యతిరేకంగా, పేద వర్గాల అభ్యున్నతి కొరకు, ముఖ్యంగా బాలికల విద్య కొరకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు అనన్యసామాన్యం

*** మండల ముదిరాజ్ సంఘం నాయకులు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: సమాజ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు అనన్యసామాన్యం అని మండల ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. శనివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మండల ముదిరాజ్ సంఘం, బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ హోదాల్లో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. వివిధ కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై పూలేకు నివాళులు అర్పించారు.

## నవాబుపేట మండల్ కేంద్రంలో ఘనంగా బాపూలే జయంతి వేడుకలు



చేవెళ్ల , ప్రజాస్ఫూర్తి : చేవెళ్ల నియోజకవర్గం నవాబుపేట మండల్ కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో శనివానం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.జ ఈ కార్యక్రమంలో నవాబుపేట్ సర్పంచ్ గాజులగూడం నరసింహారెడ్డి తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్ ఏఎంసీ మాజీ చైర్మన్ కె రఘు సామ సంజీవరెడ్డి నవపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బిసి సెల్ అధ్యక్షులు జై శ్రీధర్ నారెగుడెం శివరాజ్ అంబేద్కర్ సంఘం నాయకులు ఎం జానీ శ్రీకాంత్ చిట్టి గిద్ద దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొని ఘన నివాళి అర్పించారు.


## వికలాంగుల ఆపద్బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

*** దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్.ముత్తినేని వీరయ్య వర్మ**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ నల్లగొండ ఆధ్వర్యంలో జిల్లాలో దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ హాజరై, మాట్లాడుతూ దివ్యాంగుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరుగుతుందని అందులో భాగంగా దివ్యాంగులకు పెద్దన్న లాగా పాత్ర పోషిస్తూ దివ్యాంగుల జీవితాలు వెలుగు నింపుతున్న మహనీయుడు మన ముఖ్యమంత్రి రేవంతన్న అని అన్నారు. గత ప్రభుత్వాలు దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే కేవలం లక్ష రూపాయలు ఇచ్చేవారు ఈ ప్రభుత్వం, ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి వార్డెన్ వెంకటరెడ్డి సీనియర్ అసిస్టెంట్ బాలయ్య ఆఫీస్ సిబ్బంది నవీన్, సునీల్, కొత్త వెంకన్న దివ్యాంగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి/ఖమ్మం : అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ, అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర కాంతిని నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. శనివారం నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి,ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

*** జిల్లా కలెక్టర్ అంకిత్**

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్, ఇతర భూ సమస్యలపై జిల్లా కలెక్టర్ శనివారం తహశీల్దారులు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సడలించిన నిబంధనల ఆధారంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత దరఖాస్తులపై వెంటనే నోటీసులు జారీ చేసి, వేగవంతమైన చర్యలు చేపట్టి సమస్యలను



పరిష్కరించాలని తాసిల్దారులను ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను తహశీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా అన్ని భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, డిలీషన్ ప్రక్రియను కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చేపట్టాలని సూచించారు. మరణించిన వ్యక్తుల పేర్ల తొలగింపు విషయంలో నోటీసులు జారీ చేసి, సరైన ధ్రువీకరణ అనంతరం మాత్రమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రక్రియలో బిఎల్వోలు క్షేత్రస్థాయిలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పాల్వంచ, దమ్మపేట, కరకగూడెం తదితర మండలాల్లో అటవీ, రెవెన్యూ, ఇతర భూ సమస్యలకు సంబంధించిన సమగ్ర నివేదికలను వెంటనే సిద్ధం చేసి రేపటిలోగా సమర్పించాలని తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## షాద్‌నగర్‌లో భారీష్ పూజల ముఠా గుట్టురట్టు

*** ఇద్దరు నిందితుల అరెస్ట్**

*** నిందితుల నుండి రూ. 6 లక్షల నగదు, స్కోడా కారు స్వాధీనం**






ప్రజాస్ఫూర్తి,షాద్నగర్ : గుప్తనిధులు, భారీష్ పూజల పేరుతో అమాయక ప్రజలను నమ్మించి, దోచుకుంటున్న అంతర్ జిల్లా ముఠాను షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి రూ. 6 లక్షల నగదుతో పాటు ఒక కారు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన మక్బూల్ బాషా అనే మెకానిక్‌కు కోటేశ్వరరావు అనే వ్యక్తి పరిచయమయ్యాడు. భారీష్ పూజల ద్వారా 10 లక్షల రూపాయలను 30 లక్షలుగా మార్చవచ్చని నమ్మించిన నిందితులు, అతడిని షాద్‌నగర్ రమ్మని పిలిచారు. వారి మాటలు నమ్మిన బాషా, ఈ నెల 2వ తేదీన తన స్నేహితులతో కలిసి రూ. 9 లక్షల నగదుతో షాద్‌నగర్ చేరుకున్నారు. నిందితులు బాషాను పట్టణంలోని సి.ఎస్.కె విల్లాస్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూజల పేరుతో నమ్మించి, బాషా వద్ద ఉన్న రూ. 9 లక్షల నగదును చూశారు. సరిగ్గా అదే సమయంలో ముఖాలకు మాస్కులు ధరించిన మరో నలుగురు వ్యక్తులు వచ్చి బాషాను మారణాయుధాలతో బెదిరించారు. చంపేస్తామని భయభ్రాంతులకు గురిచేసి నగదు బ్యాగును లాక్కొని, బాధితులను విల్లాలో బంధించి నిందితులంతా పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్ కె. సుధీర్ బాబు, డిసిపి సి.హెచ్ శిరీష, ఎసిపి ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో విచారణ ప్రారంభించారు. రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి సీతారాం నేతృత్వంలోని క్రైమ్ టీం సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించింది. శనివారం నిందితులైన కనకవల్లి బ్రహ్మయ్య అలియాస్ అన్నారెడ్డి (మల్కాజిగిరి), తోడపునూరి మహేష్ అలియాస్ మధుసూదన్ రెడ్డి (కామారెడ్డి)లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి రూ. 6 లక్షల నగదు, ఒక స్కోడా కారు, రెండు ఖరీదైన సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న రవి గ్యాంగ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. చాకచక్యంగా కేసును ఛేదించిన క్రైమ్ డిఎస్సై శివారెడ్డి, ఎస్సై శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుళ్లు రవీందర్, బాల్ రాజ్, పిసిలు మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, సంతోష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు. వీరికి రివార్డులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## షాద్‌నగర్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : జ్యోతిరావు పూలే ఆశయాలు, సంఘ సేవ చిరస్మరణీయమని షాద్ నగర్ శాసనసభ్యులు, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్ నగర్ జేఏసీ, ప్రజా సంఘాలు, కుల సంఘాలు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 119 జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే బాయ్ విగ్రహాల వద్ద జయంతి ఉత్సవాల సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వం, సీనియర్




నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘు, బాలరాజు గౌడ్, జేఏసీ చైర్మన్ జనార్దన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, సిద్ధార్థ, కన్వీనర్ బాలరాజు యాదవ్, ట్రెజరర్ రాము గౌర్ల, మాజీ ఏఎంసి చైర్మన్ వీరాంజనేయులు, కౌన్సిలర్లు ప్రవీణ్, దిలీప్, అప్పి, ముబారక్, కృష్ణయ్య, బాలరాజు జంగయ్య, గిరిజన నాయకులు శ్రీను నాయక్, యువ సత్తా లక్ష్మణ్, రామారావు, రమేష్, మందారం నరసింహులు, రవీంద్రనాథ్, ఆర్టీసీ అర్జున్ కుమార్, కాశన్న, క్రాంతి కుమార్, కత్తి చంద్రశేఖర్, బీసీ జనసేన స్రవంతి, జలజ, అనురాధ, రాధా వర్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డబ్ల్యుఎస్ స్టేట్ డైరెక్టర్‌గా నియమితులైన శివరాత్రి నిఖిల్ కు శుభాకాంక్షలు

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్రానికి ఎన్డబ్ల్యుఎస్ స్టేట్ డైరెక్టర్‌గా శివరాత్రి నిఖిల్ నియమితులైన సందర్భంగా శనివారం చైతన్య విద్యా నికేతన్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలుపుతూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు,చైతన్య విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్.శివరాత్రి యాదగిరి,డైరెక్టర్ శివరాత్రి మంగ,ప్రిన్సిపాల్ సాయితేజ,ఇన్చార్జి గీత,ఉపాధ్యాయులు రామకృష్ణ,సుబ్బారెడ్డి, రాంరెడ్డి, భరత్, సుధ, రాణి, సవిత, స్వప్న, మమత, కృష్ణవేణి, కవిత, సరిత, శశికళ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ చైర్మన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావులన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్ చెన్నబోయిన అనూష ,బూరుగు లత ,బొల్లిశెట్టి రాజు, భూక్యా సంపత్, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్ , బొల్లి శ్రీనివాస్, ఆకుల రజిత, వైద్యం కిరణ్ ప్రసాద్ , గాదెపాక రవీందర్, సుప్రజ, స్వరూప, ప్రజా ప్రతినిధులు, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

*** హుస్నాబాద్ సిఐ కే. శ్రీను**



అక్కన్నపేట , ప్రజాస్ఫూర్తి : అక్కన్నపేట్ మండలంలోని కట్కూరు గ్రామంలో సిసిటివి కెమెరాల ఏర్పాటుపై అక్కన్నపేట ఎస్ఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ సిఐ శ్రీను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ సిద్దిపేట సురక్ష నేత్ర'కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోని ప్రధాన ప్రవేశ ద్వారాలు మరియు నిష్క్రమణ మార్గాల వద్ద విధిగా సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో భద్రత కూడా ఒక భాగమని సర్పంచులు గ్రామ పెద్దలు తమ గ్రామాల భద్రత కోసం చొరవ తీసుకుని కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సిసిటివి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నివారణతో పాటు ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అక్కన్నపేట్ ఎస్ ఐ ప్రశాంత్ గ్రామ ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## హుస్నాబాద్ లో ఘనం గా పూలే జయంతి వేడుకలు



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన వివిధ సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం జీవితాన్ని ధారపోసిన మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలను హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాదేపాక రవీందర్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ వెంకన్న గౌడ్ జనజాగృతి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్. నాయకులు తొందూరు ఎల్లయ్య బహుజన్ కొమ్ముల సంపత్ బోయిని రాజమల్లయ్య, పంతడుపుల వెంకటస్వామి, పొన్నాల ఫ్రాన్సిస్ కొలుగురి అశోక్ బోయిని రాజశేఖర్ బెజ్జంకి విశ్వనాథం అర్షం జనార్ధన్ దండి కొమురయ్య సుధాకర్ దేగల వెంకటేశ్వర్లు వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పగిలిన మ్యాన్ హోల్ మూత

*** ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : సూరారం కాలనీలో మురుగునీటి కాలువ మ్యాన్ హోల్ కవర్ పగిలిపోయి నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పగిలిపోయిన మ్యాన్ హోల్ మూతలను బాగు చేయాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ యాప్ ద్వారా మార్చి 31 న ఆన్లైన్ ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు అట్టి సమస్య పరిష్కరించలేదని సూరారం కాలనీ నివాసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ జనరల్ సెక్రెటరీ వి నరేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్




నల్గొండ, ప్రజాస్ఫూర్తి : నల్గొండ జిల్లా పరిధిలో జాతీయ రహదారులు ఇతర హైవేలపై రాత్రి సమయంలో ఆగి ఉన్న లారీలు, ట్రక్కులు ఇతర భారీ వాహనాల నుండి వరుసగా డీజిల్ దొంగతనాలు జరుగుతున్న ఘటనలు ఇటీవల ఎక్కువగా జరుగుతుండడంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీజిల్ దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు అదన పేస్ట్టు రమేష్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి మరియు చిట్యాల సిఐ నాగరాజు గారి పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, హైవేలు , అనుమానాస్పద ప్రాంతాల్లో గస్తీ పెంచడం జరిగిందని చెప్పారు.ఈ క్రమంలో పదవ తేదీ రాత్రి రాత్రి సమయంలో చిట్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హైవేపై అనుమానాస్పదంగా నిలిపి ఉంచిన ఒక డీసీఎం వాహనాన్ని గమనించామని అందులోని వాహనాన్ని తనిఖీ చేయగా, వడ్లపట్టాల చాటున డీజిల్ తో నిండిన క్యాన్లు దాచిపెట్టినట్లు గుర్తించారు. మొత్తం సుమారు 400 లీటర్ల డీజిల్ అక్కడ లభించిందని అందులో ఉన్న డ్రైవర్ బాలకృష్ణ ఇతరులను అదుపులోకి తీసుకొని విచారణ జరపగా హైవేపై ఆగి ఉన్న గుర్తు తెలియని లారీల నుండి డీజిల్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు అదన స్పీ రమేష్ తెలిపారు. ముఠాకు చెందిన మరికొంత మంది సభ్యులు మరో డీసీఎం వాహనంతో కొంత దూరంలో ఉన్నట్లు సమాచారం రావడంతోదీనిపై వెంటనే స్పందించి ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టి రెండవ డీసీఎం వాహనాన్ని కూడా గుర్తించి, దానిలో మిగతా డీజిల్ మరియు మొత్తం 6 గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు .ముడావత్ గాంధీ నాయక్,ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్,బనావత్ తుల్స్య నాయక్, .ముడావత్ బాలకృషరామవత్ వాగ్య నాయక్,మైనర్ బాలుడు లను అరెస్ట్ చేశామన్నారు నిందితులందరూ పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారని చెప్పారు. వీరు నేరం ఎలా చేస్తారంటే నిందితులు ముందుగా హైవేలపై రాత్రి సమయంలో ఆగి ఉన్న లారీలు ఇతర వాహనాలను లక్ష్యంగా ఎంచుకుంటారు. వాహనాల డ్రైవర్లు నిద్రలో ఉన్న సమయంలో, వాహనంలోని డీజిల్ ట్యాంకులను తెరిచి డీజిల్‌ను దొంగిలిస్తారు.దొంగిలించిన డీజిల్‌ను తమ వాహనాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్యాంకుల్లో నింపుకుంటారు.ఆ తర్వాత ఎవరికి అనుమానం రాకుండా అక్కడి నుండి త్వరగా వెళ్లిపోతారు.ఈ విధంగా వీరు చెడు వ్యాసనాలకు అలవాటు పడి సులువుగా సంపాదించాలనే ఉద్దేశ్యం తో ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతునట్లు, గతంలో కూడా పలు జిల్లాల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడి 20 కేసులకు పైగా నమోదైనట్లు విచారణలో వెల్లడైంది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ హైవేలపై ప్రయాణించే ప్రజలు మరియు వాహనదారులు, అనుమానాస్పద వ్యక్తులు లేదా డీజిల్ దొంగతనాలు గమనించిన వెంటనే 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని కోరుతున్నారు. చాలా సందర్భాలలో బాధితులు వెంటనే ఫిర్యాదు చేయకపోవడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశాలు పెరుగుతున్నాయని పోలీసులు తెలిపారు.ఈ కేసులోని ముఠా సభ్యులను నల్గొండ డి.ఎస్.పి. కె.శివరాం రెడ్డి పర్యవేక్షంలో పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన, నల్గొండ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ లు ఎమ్.జితేంధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, చిట్యాల ఎస్.ఐ రవి కుమార్,సిసిఎస్ ఎస్ఐలు విజయ్ కుమార్, మధు, సతీష్‌వర్మ సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన గిరి, పుష్పగిరి, వహీద్ పాషా, శ్రీను, కానిస్టేబుల్స్, అస్రర్ దస్తాగిరి , సాయికుమార్, జూనేద్ , శివరాజు, నరేశ్ మరియు ఇతర సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్.పి. ప్రత్యేకంగా అభినందించి రివార్డులను ప్రకటించారు.

# తల్లంపాడు రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ

*** భారీగా తగ్గిన బియ్యం నిల్వలు.. డీలర్ పై కేసు నమోదు**



ఖమ్మం జిల్లా /ప్రజాస్ఫూర్తి : ఖమ్మం రూరల్ మండలం, తల్లంపాడు గ్రామంలో రేషన్ షాపును సివిల్ సప్లై అధికారులు శుక్రవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి (డీసీఎస్ఓ), జిల్లా సరఫరా బృంద అధికారి (డీటీసీఎస్), ఖమ్మం రూరల్ వారు సంయుక్తంగా ఖమ్మం రూరల్ మండలం, తల్లంపాడు గ్రామంలో ఉన్న రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ షాపులో ఉండవలసిన రేషన్ బియ్యం నిల్వలతో పోలిస్తే 43.68 క్వింటాళ్ళు రేషన్ బియ్యం తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇది పేదల హక్కులను హరించే తీవ్రమైన నేరంగా పరిగణించబడిందని అధికారులు తెలిపారు.నిల్వల లోపం నిరూపితమైన నేపథ్యంలో సంబంధిత డీలర్‌పై వెంటనే ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ కింద 6ఏ కేసు నమోదు చేయడమైనది. చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నారు.జిల్లాలోని అన్ని రేషన్ షాపు డీలర్లు నిబంధనలకు అనుగుణంగా నిల్వలు సక్రమంగా నిర్వహించాలని, లేనిపక్షంలో కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఖమ్మం జిల్లా డీసీఎస్ఓ తీవ్రంగా హెచ్చరించారు. ఇటువంటి ఔచక తనిఖీలు జిల్లా అంతటా నిరంతరం కొనసాగుతుందన్నారు.

# యూటర్న్ వద్ద ప్రమాదాలు

*** కాలువలోకి దూసుకెళ్లిన కారు, తప్పిన పెను ప్రమాదం**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం-విజయవాడ జాతీయ రహదారిపై ప్రమాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. రహదారి పనులు సంవత్సరాలుగా నత్తనడకన సాగుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకొని ప్రాణనష్టం సంభవించినా మార్పు కనిపించడం లేదు.శనివారం మధ్యాహ్నం మణుగూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్న కారు రామవరం ఎస్సీబీ నగర్ యూటర్న్ వద్ద అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదు.సమాచారం అందుకున్న కొత్తగూడెం టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ ఘటనాస్థలికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది సహాయంతో క్రేన్ ద్వారా కారును బయటకు తీశారు.గతంలో భారీ వర్షాల కారణంగా ఎస్సీబీ నగర్ ప్రాంతం జలమయం కావడంతో అప్పటి మున్సిపల్ అధికారులు జాతీయ రహదారిలోని డివైడర్‌ను తొలగించి నీటిని కాలువలోకి మళ్లించారు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు డివైడర్‌ను పునరుద్ధరించకపోవడంతో యూటర్న్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇక్కడ ప్రమాదాలు నివారించాలంటే డివైడర్ల మధ్య ఉన్న యూటర్న్‌లను వెంటనే మూసివేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# జ్యోతిబా పూలే ఆశయాలు స్ఫూర్తి భావితరాలకు అందించాలి

*** జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : సమానత్వం, సామాజిక న్యాయం ,నాణ్యమైన విద్య కై కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల స్ఫూర్తి భావితరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే "ద్వి శతాబ్ది" ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ ,వున్న కైలాస్ నేత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మరగానినవీన్ గౌడ్, అడిషనల్ ఎస్పీ రమేష్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చెక్కిలం రామరాజు ,దుడుకు లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, కొండూరు సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, వెంకన్న గౌడ్, భాష్పక హరి కిషన్, చొల్లేటి రమేష్ ,కేశబోయిన శేఖర్, మిర్యాల యాదగిరి, రాపోలు పరమే,ష్ చిక్కాల రాములు, కంది సూర్యనారాయణ, కే శివ, కొంపల్లి బిక్షపతి, ముంతాజ్, కరుణాకర్ గౌడ్, వాసుదేవ వెంకట నరసయ్య, పంకజ్ జాదవ్ తదితరులు మాట్లాడారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, స్థానిక తహసిల్దార్ పరశురాం ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ,తదితరులు హాజరయ్యారు.

# నేడు మూసాపేటలో హిందూ సమ్మేళనం



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : మూసాపేటలోని చిత్తరమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు హిందూ సమ్మేళన ఆహ్వాన కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శంకరాచార్య సంప్రదాయ జగదాంబ త్రిశక్తి పీఠాధిపతి బ్రహ్మశ్రీ బెనారస్ గురూజీ పాల్గొనున్నట్లు తెలిపారు. మూసాపేట, జనతా నగర్, అనుబంధ బస్తీల హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.



# ఆర్టీజన్ల సమస్యలను పరిష్కరించాలి

**– దీక్షకు సంఘీభావం తెలిపిన బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ వీరునాయక్**

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కెటిపిఎస్ ఎదుట దీక్షలు చేస్తున్న ఆర్టీజన్లకు బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ సంఘీభావం తెలిపారు. శనివారం దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు పలికి మాట్లాడుతూ ఆర్టీజన్లను పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టీజన్ కార్మికులందరికీ ఒకే విధమైన సర్వీస్ రూల్స్‌ను వర్తింపచేయాలన్నారు. వారి విద్యార్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని, తొమ్మిదేళ్లకు పైబడి పనిచేస్తున్న వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వడంతోపాటు జెన్కోలో పనిచేస్తున్న ఆర్టిజన్లందరికీ నివాస సదుపాయం కల్పించాలన్నారు. గతంలో సమ్మె చేసిన సందర్భంలో ప్రభుత్వం ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లు సాధించుకునేంతవరకు తమ జేఏసీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించనిపక్షంలో ఆర్టిజన్లతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘాల జేఏసీ నాయకులు నూనావత్ రవి నాయక్, ధరావత్ కృష్ణ, ఇస్లావత్ అనిల్, బాలాజి, కుమార్, శంకర్, శ్రీను, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

*** ఆర్టీజన్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టీజన్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాల్వంచలోని కెటిపిఎస్ ఎదుట దీక్షలు చేస్తున్న ఆర్టీజన్లకు సంఘీభావం తెలపడానికి వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న సుమారు 60 మందిని లక్ష్మీదేవిపల్లి పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలోని ఇతర విద్యుత్ ప్లాంట్‌లలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు రెండు బస్సుల్లో కొత్తగూడెం మీదుగా పాల్వంచలోని కేటీపీఎస్‌కు వెళ్లి దీక్షకు సంఘీభావం తెలపడానికి వస్తుండగా సమాచారం తెలుసుకున్న లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి ఆ బస్సులను అడ్డుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా బస్సుల్లో వస్తున్న వారందరినీ లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించారు.

# సామాజిక విప్లవకారుడు పూలే

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**




ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు వంగ వెంకట్, బొమ్మెర శ్రీనివాస్, చందర్ రావు, లింగేశ్ తదితరులు పాల్గొన్నారు.

**– శేషగిరి భవన్‌లో...**

సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ఎస్ వి రమణమూర్తి, నేరెళ్ల రమేష్, నాయకులు పి సత్యనారాయణాచారి, గుగులోత్ నగేష్, నదీమ్, సోమయ్య, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

**రామవరంలో...**

స్థానిక రామచంద్ర కాలేజ్ పార్క్‌లో 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ఆధ్వర్యంలో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి కనకరాజు, బొంకురి పోశం, హరి సింగ్, రమణ, మొయినుద్దీన్, నజీర్, మద్దికుంట గణేష్, వెంకటేశ్వర్లు, కుమ్మరి శ్రీను, అశోక్, వలిపే రెడ్డి ఈశ్వర్, పురుషోత్తం, మాతంగి దివ్య, గద్దం రాజశేఖర్, సాయి, దప్పు కుమార్, బాబురావు, ఆర్. కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజన చైతన్యానికి వెలుగునిచ్చిన మహానుభావుడు జ్యోతిరావు పూలే



కూకట్ పల్లి, ప్రజాస్ఫూర్తి : బహుజన చైతన్యానికి వెలుగునిచ్చిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని వివేకానందనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ లోనీ రిక్షా పుల్లర్స్ కాలనీలోనీ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి సీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల బద్రయ్య,ప్రవీణ్ ,ఆంజనేయులు, జగదీష్‌గౌడ్, గాయకుడు శంకర్,విక్రమ్,మధు,సత్యనారాయణ,యశ్వంత్ ,యాదయ్య,రాంచందర్,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్,రమేష్ రావు,బాబు, కుమార్, రవీందర్, అంజి, జగదీష్, శ్రీధర్, అనిల్, సంపత్, వెంకటేష్, మహేష్,నరహరి,రామ్మూర్తి,యాదగిరి ,మోహన్ చారి,సంతోష్,సతీష్,హరీష్, వినయ్, నవీన్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, శ్రీరంగాపురం, వనపర్తి జిల్లా : మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం సహాయ కార్యదర్శి జె. రాము, ప్రధాన కార్యదర్శి జి. క్రాంతి కుమార్, కోశాధికారి బి. అశోక్ తదితరులు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం.మద్దిలేటి యాదవ్, ఉపసర్పంచ్ కళ్యాణి ఖాజా మాట్లాడుతూ... మహిళల విద్యాభివృద్ధికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు దేశానికి ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి, మాజీ ఉపసర్పంచ్ ఆర్పీ బిసన్న, మాజీ వార్డు సభ్యుడు బలమోని ఆంజనేయులు, మాజీ సంఘ అధ్యక్షులు జె. బుచ్చన్న, కె. నారాయణ, డి. శ్రీనివాసులు, సుమన్, జి. శ్రీనివాసులు, జి. చరణ్, జి. శివ, కె. వెంకటేష్, జూదం శివకుమార్, జె. వెంకటేష్, సద్దు, సాయి, ఆటో డ్రైవర్లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి జ్యోతిరావు పూలే


**: కలెక్టర్ అంకిత్**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:సామాజిక సమానత్వం, విద్యా వ్యాప్తి కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే దేశానికి మార్గదర్శకుడని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో పూలే 200వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం

*** ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు చేసిన జ్యోతిబా పూలే ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని బీఆర్ఎస్ ఎల్ పీ. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ జీడిమెట్ల బస్ డిపో, సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ లలో మహిళా విద్యా విస్తరణకై పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తలు జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోళ్ల రాజు గౌడ్, కార్యదర్శి ముద్దా మహేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, సభ్యులు కృష్ణ, నాగరాజ్, నరసింహ, కవిత, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, దుండిగల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, ప్రభాకర్, యూసుఫ్, ఏవి శేషాచారి, శ్రీనివాస్ రెడ్డి, తారా సింగ్, మంగ, చందు, కరాటే శ్రీను, కోల శ్రీకాంత్, విజయ్, వేణు ముదిరాజ్, కైసర్ బాషా, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన ఎస్.వి.ఎన్ ఈవెంట్స్ గోదాం ను పరిశీలించిన ఎమ్మెల్యే



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదానికి ఆహుతైన ఎస్.వి.ఎన్ ఈవెంట్స్ గోదాంను శనివారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పరిశీలించారు. బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతైన ఎస్ వి ఎన్ ఈవెంట్స్ కార్యాలయ సంఘటనాస్థలిని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సందర్శించారు.అనంతరం ఎస్వీఎన్ ఈవెంట్స్ ప్రొప్రైటర్, బాధితుడు వెంకటేష్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కి ప్రమాదతీరును వివరించి కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ఎస్వీఎన్ ఈవెంట్స్ గోదాం కాలిన సంఘటనలో ప్రొప్రైటర్ వెంకటేష్‌కు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, ప్యాక్స్ చైర్మన్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు పోలే శ్రీనివాస్, పుప్పాల భాస్కర్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, అలుగారి సత్య నారాయణ, సగ్గిడి శ్రీనివాస్ రావ్, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీ నారాయణ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్, ధనుంజయ్, దామోదర్, రఘుపతి రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాట్సప్ ద్వారా రిజిస్ట్రేషన్ల సేవలు



హైదరాబాద్: స్థిరాస్తులు, భూములకు సంబంధించిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సేవలను ఇకపై 'మీసేవ వాట్సప్' ద్వారా సులువుగా పొందవచ్చు. డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో కొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మీ సేవ కమిషనర్ టి.రవికిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జనన, ఆదాయ ధ్రువపత్రాలు, పోలీస్ చలాన్లు, విద్యుత్ బిల్లు తదితర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# మత్తు పదార్థాల అనర్థాలపై ప్రజలకు అవగాహన

ప్రజాస్ఫూర్తి, షాద్ నగర్ : మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ఈశ్వర కాలనీలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎం.ఎల్.హెచ్.పి వైద్యాధికారి డాక్టర్ సాదిక్ అహ్మద్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్, కౌన్సిలర్ ప్రవీణ్ కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ బసవేశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ బీపీ, షుగర్ పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 73 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాస్ వెల్లడించారు.

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

హెల్త్ వీక్‌లో భాగంగా డ్రగ్ అబ్యూస్ మత్తు పదార్థాల వినియోగం పై హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాస్ అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వల్ల శరీరంతో పాటు మనస్సు, కుటుంబం కూడా చిన్నాభిన్నమవుతుందని



హెచ్చరించారు. నేటి యువత గంజాయి, కొకైన్ వంటి అలవాట్లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వల్ల గుండె, లివర్, కిడ్నీలు దెబ్బతింటాయని, వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందని వివరించారు. యువత ఒత్తిడికి లోనవ్వకుండా క్రీడలు, యోగా వంటి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే తల్లిదండ్రులతో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంటయ్య, మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్, ఏఎన్ఎం రామదేవి, ఆశా కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు

- 450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం
- నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు: జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: జిల్లాలో ప్రజా పంపిణీ కింద అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన దాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం తెల్లవారుజామున సివిల్ సప్లై అధికారులు, పోలీస్ విభాగం కలిసి నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను కూడా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా టేకులపల్లి మండలంలో మరో ఘటనలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రానికి తరలించే ప్రయత్నంలో ఉన్న లారీని అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మళ్లించేందుకు యత్నించినట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్లు తెలిపారు. ఈ రెండు ఘటనలపై విచారణ కొనసాగుతోందని, సంబంధిత నిందితులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కంట్రోల్ ఆర్డర్ నిబంధనలు, బీఎన్ఎస్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై సమాచారం అందించేందుకు ముందుకు రావాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల కోసం పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతి రావు పూలే

* **ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**




ఉప్పల్, ప్రజాస్ఫూర్తి : మానవ హక్కుల కోసం పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే 199వ జయంతి సందర్భంగా స్థానిక ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయి ,జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, కృష్ణ, శ్రీహరి, సిద్ధు, చింటూ, గోపి ,అరవింద్ ,మహేష్, ఆకాష్, విక్రమ్, ప్రవీణ్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బాగుండే'లా'.. బాటలు వేసుకుందాం ఇ'లా'

## పన్నెండు/ఇంటర్ తర్వాత లా కెరీర్

**లాయర్ అనగానే రోజంతా కోర్టులో పని చేస్తారని అనుకుంటారు. కానీ అది నిజం కాదు. నల్ల కోటు, కోర్టు మెట్లు, యువరానర్ అనే మాట, కోర్టుకు వెళ్లి వాదించడం ఇది న్యాయవాది వృత్తిలో ఒక కోణం మాత్రమే. చాలామంది లాయర్లు అసలు కోర్టు మెట్లు కూడా ఎక్కక పోవచ్చు. వారు చాలా సమయం లీగల్ రీసెర్చ్, డాక్యుమెంటేషన్, సెటిల్ మెంట్లు, క్లయింట్స్‌తో చర్చల ద్వారా స్ట్రాటజీలు మాట్లాడుతూ ఉంటారు. లా ఎంట్రన్స్‌కి ఎలిజిబిలిటీ ఉన్నవారు అర్హులు. కానీ లాయర్‌గా ఎదగాలన్నా , బార్‌లో ప్రవేశం, ప్రాక్టీస్ చేయాలన్నా లా పట్ల అభిరుచి, విస్తృత పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, నెగోషియేషన్ స్కిల్స్ అవసరం.**

### అవకాశాలు

- లా కెరీర్ చేయాలనుకునే వారికి వివిధ రకాల అవకాశాలు ఉన్నాయి. లా కెరీర్‌ని ముఖ్యంగా కింది విభాగాలుగా విభజించుకోవచ్చు.
  1) లిటిగేషన్
  2) కార్పొరేట్ లాయర్
  3) జ్యుడీషియల్ సర్వీసెస్
  4) అకడమిక్
  5) లీగల్ జర్నలిస్ట్, లీగల్ అనలిస్ట్

### లిటిగేషన్

- లిటిగేషన్ లాయర్లు కోర్టులో క్లయింట్‌ను రిప్రజెంట్ చేస్తారు. లిటిగేషన్ న్యాయవాదులు విడాకులు, వ్యాపారం వంటి లా స్పెషల్ ఏరియాస్‌లో అనుభవం కలిగి ఉంటారు. లిటిగేషన్ అంటే మనుషుల మధ్య లేదా కొన్ని గ్రూప్‌ల మధ్య ఉన్న విభేదాలు, కోర్ట్ ముందు ఆ సమస్యకు పరిష్కారం చూపే ప్రయత్నం. ఆ సమస్యకు పరిష్కారం అనేది కోర్టులో లేదా కోర్టు బయట చర్చలతో కూడా దొరకవచ్చు. విభేదం అనేది ఒక చట్టబద్ధమైన హక్కుకు సంబంధించి ఉంటే దాన్ని కోర్టు ముందుకు తీసుకెళ్లవచ్చు. ఇటువంటి సమస్యలు సాధారణ మనుషుల మధ్య, పబ్లిక్ ఇంట్రెస్ట్ ప్రకారంగా లేదా పేటెంట్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఇలా దేనికైనా సంబంధించి ఉండవచ్చు. క్రిమినల్ లాయర్, సివిల్ లాయర్ లా ప్రాక్టీస్ చేయవచ్చు.

### కార్పొరేట్ లా

- కార్పొరేట్ లాయర్ ఎన్నో బిజినెస్ డీల్స్‌లో ప్రముఖ పాత్ర వహిస్తారు. ఒక కంపెనీ పెట్టాలనుకున్నా, ఇంకో కంపెనీని కొనాలనుకున్నా, రెండు కంపెనీలను కలపాలనుకున్నా చర్చల నుంచి అగ్రిమెంట్లు పూర్తయ్యేవరకు వీరి పాత్ర ఎక్కువ. భవిష్యత్తులో తన క్లయింట్‌కి ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవడం వీరి బాధ్యత. కంపెనీలకు వారి చట్టబద్ధమైన హక్కుల గురించి తెలియజేయడం, వారు చేసే బిజినెస్ డీల్స్ చట్ట పరంగా ఉండేలా చూసుకోవాల్సింది వీరే. లీగల్ అడ్వైజర్లు ఒక సంస్థ, దాని ఉద్యోగులకు న్యాయ సలహా, సేవలను అందించడానికి ప్రభుత్వం, పెద్ద కంపెనీలు, ఇతర సంస్థల ద్వారా నియమితులయ్యే న్యాయవాదులు. మరో మాటలో చెప్పాలంటే లీగల్ అడ్వైజర్లు అంతర్గత న్యాయవాదులు.

### జ్యుడీషియల్ లేదా ఇతర సర్వీసెస్

- ప్రస్తుతం జ్యుడీషియల్ సర్వీసెస్ పరీక్ష లేదా ప్రొవిన్షియల్ సివిల్ సర్వీస్ జ్యుడీషనల్ పరీక్ష నిర్వహించబడుతున్నాయి. సర్వీస్ లెవల్‌ని బట్టి లా డిగ్రీ, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. మేజిస్ట్రేట్, జడ్జి వంటి పదవిని సాధించడానికి ఇది అవసరం. సివిల్ సర్వీసెస్‌కి ప్రిపేరవచ్చు. దేశంలో ఉత్తమమైన లీగల్ బ్రైన్స్‌ని జ్యుడీషనరీలో ఉండాలని ఆశిస్తూ ప్రస్తుత ప్రభుత్వం, ఆలిండియా జ్యుడీషియల్ సర్వీస్‌ని, యూపీఎస్సీ వలే రూపుదిద్దడానికి ప్రయత్నిస్తుంది. దీన్ని రాష్ట్రపతి ముర్ము కూడా సపోర్ట్ చేశారు. కాకపోతే ఇది ఇంకా ఆరంభించడంలో కొన్ని ఆటంకాలు ఎదురవుతున్నాయి.

### జర్నలిస్ట్, అనలిస్ట్

- లీగల్ జర్నలిస్ట్‌లు న్యాయ రంగానికి సంబంధించిన అన్ని విషయాల గురించి ప్రత్యేక రిపోర్టింగ్ చేసే వ్యక్తులు. లీగల్ జర్నలిజం అనేది జర్నలిజం శాఖ. ఇది జర్నలిజం, చట్టం రెండింటికి సంబంధించి ఉంటుంది. లీగల్ జర్నలిస్టులు సాధారణంగా పాత్రికేయుల మాదిరిగానే ఉంటారు. కానీ చట్టానికి సంబంధించిన విషయాలపై రిపోర్టింగ్ చేయడంపై ప్రత్యేకంగా దృష్టిపెడతారు. లీగల్ జర్నలిజానికి న్యాయ పరిజ్ఞానంతో పాటు జర్నలిజం నైపుణ్యాలు అవసరం. పత్రికా రంగం పట్ల ఆసక్తి ఉన్న వారు లీగల్ కరెస్పాండెంట్‌గా పని చేయవచ్చు. లీగల్ అనలిస్ట్‌లు చట్టపరమైన పరిశోధన చేస్తారు. చట్టపరమైన పత్రాలు, సాక్ష్యాలను సమీకరిస్తారు. ట్రాకింగ్ సిస్టమ్స్ డేటాబేస్‌లను నిర్వహిస్తారు. వ్యక్తిగత న్యాయవాదులు, న్యాయ బృందాల కోసం ఫైల్ పత్రాలను రెడీ చేయడం వంటివి చేస్తారు. ఎన్‌జీవోలతో, లీగల్ ప్రాసెస్ ఔట్ సోర్సింగ్‌లో పని చేయవచ్చు.

### అకడమిక్

- భారతదేశంలో సుమారు 1200 ప్రభుత్వ, ప్రైవేట్ లా కాలేజీలు ఉన్నాయి. బోధన రంగం పట్ల మక్కువ ఉన్న వారు లీగల్ ఫ్యాకల్టీగా స్థిరపడవచ్చు.

### ఇతర అవకాశాలు

- హయ్యర్ ఎడ్యుకేషన్. పీజీ, ఎల్‌ఎల్‌ఎంకి ప్రిపేరవచ్చు. లా డిగ్రీ పొందిన తర్వాత కొందరు ఎంబీఏకి కూడా ప్రిపేరవుతుంటారు.

### స్కిల్స్

**అనలిటికల్ అండ్ క్రిటికల్ థింకింగ్ స్కిల్స్**

- లా లో ఈ స్కిల్స్ అవసరం. రీసెర్చ్ చేయడం, డాక్యుమెంట్ చదవగలగడం, క్లయింట్స్ చెప్పే విషయాలను అర్థం చేసుకుంటూ కావలసినవి ఇన్ఫర్ చేసుకోవడం చేయగలగాలి.

**డీటెయిలింగ్**

- క్లయింట్స్ ఇచ్చే ఇన్ఫర్మేషన్‌ను క్షుణ్ణంగా పరీక్షించి, ఇన్ఫర్మేషన్‌లో లోపాలు, విట్నెస్ చెప్పేవాటిలో తప్పులను గుర్తించగలగాలి. అటెన్షన్ టు డీటెయిల్స్ అవసరం.




**ఆర్గనైజేషన్ స్కిల్స్**

- క్లయింట్ రికార్డులు, ముఖ్యమైన డాక్యుమెంట్లు, ఇతర రికార్డులు ఆర్గనైజ్డ్‌గా ఉంచుకోవాలి. కంప్యూటర్ టూల్స్ ఉపయోగించి షెడ్యూలింగ్, ఇన్ఫర్మేషన్ స్టోర్ చేసుకుంటారు. కంప్యూటర్ స్కిల్స్ వీరికి ఉపయోగపడతాయి.

**కమ్యూనికేషన్ స్కిల్స్**

- లాయర్లు ఎదుటి వారిని కన్విన్స్ చేసేలాగా మాట్లాడాలి. అలాగే వారికి రైటింగ్ స్కిల్స్ అవసరం. డ్రాఫ్టింగ్, డాక్యుమెంట్ రైటింగ్‌లో తప్పులు లేకుండా, లూప్ హోల్స్ లేకుండా ఉండాలి. ఫైనాన్షియల్ స్కిల్స్ ఉండటం కూడా ఉపయోగపడుతుంది.

**నాలెడ్జ్**

- లీగల్ నాలెడ్జ్, టెక్నికల్ పదాలు, లా, అందులోని సెక్షన్ల పట్ల లోతైన అవగాహన అవసరం.

**ఎంట్రన్స్ ఎగ్జామ్స్**

- పదో తరగతి పూర్తి చేసుకుని, 12వ తరగతి/ ఇంటర్ పరీక్షల తర్వాత ఈ పరీక్షలు రాయడానికి అర్హత ఉంటుంది.

**కామన్ లా ఎంట్రన్స్ టెస్ట్ (క్లాట్)**

- దేశంలోని 24 నేషనల్ లా యూనివర్సిటీలకు ఇది ప్రవేశ పరీక్ష. 120 మార్కులు, 2 గంటల సమయంలో నిర్వహిస్తారు. 1/4 నెగెటివ్ మార్కింగ్ ఉంది.
- ఇందులో 5 సెక్షన్లు ఉంటాయి. ఇంగ్లిష్ లాంగ్వేజ్ (22–26 ప్రశ్నలు), కరెంట్ అఫైర్స్ అండ్ జనరల్ నాలెడ్జ్ 28 నుంచి 32, లీగల్ రీజనింగ్ నుంచి 28 నుంచి 32, లాజికల్ రీజనింగ్ నుంచి 22 నుంచి 26, క్వాంటిటేటివ్ టెక్నిక్స్ నుంచి 10 నుంచి 14 ప్రశ్నలు వస్తాయి. ఇవన్నీ ఇంగ్లిష్‌లో ఉంటాయి. అన్ని సెక్షన్లు ప్యాసేజ్ రూపంలో ఉంటాయి. 450 పదాల వరకు ఈ ప్యాసేజ్‌లు ఉంటాయి.

### క్లాట్ ప్రిపరేషన్

- క్లాట్ (https://consortiumofnlus.ac.in/) రీడింగ్ అండ్ రీజనింగ్ స్కిల్స్, జనరల్ అవేర్‌నెస్, మ్యాథ్స్ ఎబిలిటీని పరీక్షిస్తుంది.

1) **పుస్తక పఠనం:** క్లాట్‌లో ఉన్న అన్ని సెక్షన్లపై రీడింగ్ స్కిల్స్ ప్రభావం ఎక్కువగా ఉంది. సుమారు 450 పదాల ఒక వ్యాసం చదవాలంటే కనీసం 2–5 నిమిషాల సమయం పట్టవచ్చు. ఆ తర్వాత ఆ వ్యాసానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానం కూడా ఆలోచించాలి. కాబట్టి ఎంత త్వరగా చదివి అర్థం చేసుకోగలమో, అన్ని ఎక్కువ ప్రశ్నలు చేయగలం. ఇంగ్లిష్ పుస్తకాలు, న్యూస్ మ్యాగజీన్స్ చదివి, అవి రాసిన విధానంపై, ఉపయోగించే పదజాలంపై పట్టు సాధించాలి.
2) **పత్రికా పఠనం:** జీకేలో ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలంటే రోజూ వార్తలు చదవాలి. జాతీయ, అంతర్జాతీయ వార్తలపై అవగాహన ఉండాలి. కరెంట్ అఫైర్స్, ఆ విషయాలకు సంబంధించిన ఇతర విషయాలు చదవాలి. ముఖ్యమైన విషయాలపై ఎక్కువ సమాచారం సేకరించాలి.
3. **కాన్సెప్ట్స్ అండ్ ప్రాక్టీస్:** లీగల్ సెక్షన్‌కి రాజ్యాంగం, లీగల్ జీకేకి సంబంధించిన విషయాల గురించి తెలుసుకోవాలి. టార్ట్స్, కాంట్రాక్ట్స్ వంటి వాటికి సంబంధించిన ప్రిన్సిపల్స్ ప్రశ్నలు వస్తే అర్థం చేసుకోవాలి. క్రిటికల్ థింకింగ్ అలవర్చుకోవడానికి పజిల్ సాల్వింగ్, ఏదైనా విషయాన్ని గురించి చదివినప్పుడు ఆ విషయం వెనుక ఉన్న అంతరార్థం గురించి ఆలోచించాలి. ప్రశ్నలు అడిగే విధానం, ప్యాసేజ్‌లో ఉండే లాజికల్ లింక్స్‌ని అర్థం చేసుకోవాలి.
4) **మాక్ ఎగ్జామ్స్:** ఫైనల్ పరీక్ష కంటే ముందు మాక్ ఎగ్జామ్స్ రాసి, మార్కులను అనాలిసిస్ చేసుకోవాలి. తప్పు ఎందుకు పోయిందని ఆలోచించాలి. ఆ తప్పు మళ్లీ దొర్లకుండా చూసుకోవాలి.

- క్లాట్ కన్సార్టియానికి అనుబంధ కాలేజీలు ఈ మార్కులు అడ్మిషన్ ప్రక్రియలో పరిగణనలోకి తీసుకుంటారు. అందులో యూపీఈఎస్ డెహ్రాడూన్, నిర్మా యూనివర్సిటీ అహ్మదాబాద్, ఐసీఎఫ్ఏఐ యూనివర్సిటీ, ఐపీయూ యూనివర్సిటీ ఢిల్లీ లాంటి కళాశాలలు ఉన్నాయి.

**ఏఐఎల్ఇటీ:** ఆలిండియా లా ఎంట్రన్స్ టెస్ట్, ఎన్ఎల్‌యూ ఢిల్లీ లో సీట్ రావాలంటే ఈ పరీక్ష రాయాలి. ఇది 150 ప్రశ్నలు, 2 గంటల పరీక్ష. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. ఈ పరీక్షలో ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్, రీజనింగ్ సెక్షన్స్ ఉంటాయి. క్లాట్ లాగా అన్ని ప్యాసేజ్‌లు కాకుండా ఇందులో స్టేట్‌మెంట్ బేస్డ్ లేదా పేరాగ్రాఫ్ బేస్డ్ ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి.

**టాప్ లా కాలేజీలు**

- దేశంలోనే టాప్ 20 లా కాలేజీల్లో ఎన్ఎల్‌యూలే కాకుండా ఇతర ప్రఖ్యాత యూనివర్సిటీ లు.. సింబయాసిస్ యూనివర్సిటీ–పుణె, జామియా మిలియా యూనివర్సిటీ–ఢిల్లీ, కళింగ ఇన్‌స్టిట్యూట్ అఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ–భువనేశ్వర్, అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ–యూపీ, పంజాబ్ యూనివర్సిటీ–చండీగఢ్, ఇండోర్ లా ఇన్‌స్టిట్యూట్, బెనారస్ హిందూ యూనివర్సిటీ, క్రైస్ట్ యూనివర్సిటీ– బెంగుళూరు.
- ఇవే కాకుండా జిందాల్ లా స్కూల్, ఎన్ఎంఐఎంఎస్ కిరీట్ మెహతా లా స్కూల్ లాంటి ప్రఖ్యాత కళాశాలలు ఉన్నాయి.
- ఇంటర్‌లో ఏ స్ట్రీమ్ చదివినా కావాల్సిన ఉత్తీర్ణత శాతం ఉంటే ఈ పరీక్షలు రాయవచ్చు. కాకపోతే కొన్ని సందర్భాల్లో ఎలిజిబిలిటీ చూసుకోవలసిన అవసరం రావచ్చు. కొన్ని బీబీఏ ఎల్ఎల్‌బీ, బీకాం ఎల్ఎల్‌బీ కోర్సుల్లో అకౌంటింగ్, ఆడిటింగ్ లేదా బిజినెస్ స్టాటిస్టిక్స్ వంటివి ఉండటం వల్ల ఇంటర్‌లో ఎకనామిక్స్, కామర్స్ అలాగే మ్యాథమెటిక్స్ కాన్సెప్ట్స్ ఉండటం వల్ల తర్వాత ఎక్కువగా ఉపయోగపడుతుంది.



# బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉపకోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో



బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## తప్పుడు ప్రచారం చేస్తే..
# చెప్పు తెగుతది!: సీతక్క

ములుగు: అంగన్వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందన్న దుష్ప్రచారాన్ని మంత్రి సీతక్క ఖండించారు. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తే.. చెప్పు తెగుతదని హెచ్చరించారు. ములుగులో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లకు రూ.11,650కు ఫోన్లు కొంటే.. రూ.14వేలు అని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారం పునర్నిర్మాణం పనుల్లో అవినీతికి తావులేదన్న సీతక్క.. ఆధారాలు ఉంటే చూపాలని సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలన్నారు.



# రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే: కేటీఆర్

ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో మంచి పాలన అందించాల్సిన అవసరముందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ డబ్బులు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని ఎంత వరకు అమలు చేసిందని ప్రశ్నించారు. "సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి ఎన్నిసార్లు వెళ్లారో.. ఎందుకు వెళ్తున్నారో ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు అన్నీ ఇన్నీ కాదు. యువతకు 2 లక్షల ఉద్యోగాలు



ఇస్తానని ఊరించి.. గద్దెనెక్కి గడిచిన రెండున్నరేళ్లలో 11వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. స్కూటీలు, నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి మహిళలను కూడా మోసం చేశారు. రెండు నెలల పింఛను ఇవ్వకుండా వృద్ధులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించింది. గడిచిన 28 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు" అని కేటీఆర్ విమర్శించారు.

# ఐలాపురంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతపై స్టే లేదు: రంగనాథ్

అమీన్‌పూర్: సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురంలో హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఐలాపురం భూములపై 1998లో హైకోర్టు స్టేటస్ కో ఉందని, ప్రభుత్వ భూములను ఆక్రమించి ముఖీమ్ అనే వ్యక్తి ఫాంహౌస్ నిర్మించుకున్నాడని చెప్పారు. "ఫాంహౌస్ కేంద్రంగా ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడ్డాడు. 2006లో నిర్మించిన ఫాంహౌస్‌ను ఇప్పుడు 40 ఎకరాలకు విస్తరించాడు. 20 ఏళ్లుగా ముఖీమ్ తన అనుచరులతో కలిసి భూదందా చేస్తున్నాడు. ప్రభుత్వ భూములను ప్లాట్లుగా



విక్రయించి రూ.కోట్లు సొమ్ము చేసుకున్నాడు. ముఖీమ్ 100 గజాలకు రూ.10 లక్షల చొప్పున పేదలకు విక్రయించాడు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ భూ అక్రమాలకు పాల్పడ్డాడు. ఐలాపురం అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైకోర్టు ఎలాంటి స్టే ఇవ్వలేదు. సామాజిక మాధ్యమాల్లో హైడ్రా కూల్చివేతలపై తప్పుగా ప్రచారం చేస్తున్నారు" అని రంగనాథ్ అన్నారు. శనివారం భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా కూల్చివేతలు చేపట్టిన సంగతి తెలిసిందే. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి భారీ ఆపరేషన్ నిర్వహించింది. ముఖీమ్ అనే వ్యక్తి అక్రమంగా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూల్చివేసింది.



# కందకుర్తిలో కేశవ స్ఫూర్తి మందిరాన్ని ప్రారంభించిన మోహన్ భాగవత్

కందకుర్తి: నిజామాబాద్ జిల్లా కందకుర్తిలో కేశవ స్ఫూర్తి మందిరాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు హెడ్గేవార్ జన్మస్థానం నాగ్‌పూర్ అని, ఆయన పూర్వీకుల స్వస్థలం కందకుర్తి అని అన్నారు. "కందకుర్తిలో కేశవ మందిర నిర్మాణం కోసం 35 ఏళ్ల క్రితం బీజం పడింది. ఈ మందిరాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరం. భరతమాత విముక్తి కోసం హెడ్గేవార్ సంఘ్ ఏర్పాటు చేశారు. ఆయన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. హిందూ సమాజంలో ఐక్యత కోసం జీవితాన్ని ధారపోసిన వ్యక్తి. ఆర్ఎస్ఎస్ ఎవరికీ వ్యతిరేకంగా ఏర్పడిన సంస్థ కాదు. కందకుర్తి దేశానికి స్ఫూర్తి కేంద్రంగా మారింది. ప్రతి భారత పౌరుడు కందకుర్తిని సందర్శించి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.

# వాహనాల నుంచి డీజిల్ చోరీ చేస్తున్న ముఠా అరెస్టు

నల్గొండ: రోడ్డుపక్కన నిలిపి ఉంచిన వాహనాల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురు అంతరాష్ట్ర దొంగల ముఠాను నల్గొండ పోలీసులు పట్టుకున్నారు. నిందితులలో ఓ మైనర్ కూడా ఉన్నాడు. ఆ ముఠా నుంచి 1000 లీటర్ల డీజిల్ సహా.. రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా డీజిల్ దొంగతనాల కేసులు ఉన్నట్లు జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ వెల్లడించారు.



# నార్సింగి పోలీస్ స్టేషన్‌లో మంగ్లీ ఫిర్యాదు

నార్సింగి: తనపై ఆరోపణలు చేసిన న్యాయవాది సుభా సింగబోష్‌పై సినీ గాయకురాలు మంగ్లీ నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూ.150 కోట్ల మేర మోసం చేశారంటూ తనపై అతను తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్చి 21న సుభా సియపోగు పేరుతో పరిచయం చేసుకున్న వ్యక్తి తనను బెదిరించాడని వెల్లడించారు. "అతడు అమర్యాదగా బెదిరించే



ధోరణిలో మాట్లాడారు. తనను కలవాలని ఒత్తిడి చేశారు. నిరాకరిస్తే అప్రతిష్ఠ పాలుచేస్తానని బెదిరించారు. మరో వ్యక్తితో కలిసి అవమానకర వ్యాఖ్యలు చేశారు. నాకు ఎలాంటి సంబంధం లేని కరెన్సీ నోట్లు ఉన్న వీడియో చూపించి బెదిరించారు. సుభా సింగబోష్ తీరుపై నా కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు" అని మంగ్లీ ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు... పునరాలోచించుకోవాలి


హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరాలని తీసుకున్న నిర్ణయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోసిన ఆయన, కేవలం స్థానికంగా ఉన్న చిన్నపాటి విభేదాల కారణంగా పార్టీని వీడటం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. దశాబ్దాల పాటు కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతిపై అలుపెరగని పోరాటం చేసిన జీవన్ రెడ్డి, ఇప్పుడు అదే కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోవడానికి సిద్ధపడటం చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు ఆయన రాజకీయ స్థాయికి తగవని, నవ్వుల పాలు కావద్దని



సూచించారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఇచ్చిందని, కీలక బాధ్యతలు అప్పగించిందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యక్తిగత అసంతృప్తి కంటే పార్టీ సిద్ధాంతాలే ముఖ్యమని, ఇన్నేళ్ల రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని పేర్కొన్నారు. పార్టీ వీడినప్పటికీ ఆయనపై తమకు వ్యక్తిగత గౌరవం ఉందని, అయితే ఇప్పటికైనా తన నిర్ణయంపై పునరాలోచించుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ జీవన్ రెడ్డి తన మనసు మార్చుకుని వెనక్కి తగ్గితే అది ఆయన రాజకీయ భవిష్యత్తుకు, పార్టీకి మేలు చేస్తుందని అన్నారు. రాజకీయాల్లో ఆవేశం కంటే ఆలోచన ముఖ్యమని, ఆయన తప్పుడు దారిలో వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రేషన్ బియ్యం పంపిణీలో సాంకేతిక సమస్యలు

హైదరాబాద్: రేషన్ బియ్యం పంపిణీలో సాంకేతిక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లో పలు చోట్ల చౌకధరల దుకాణాల వద్ద కార్డుదారులు బారులు తీరుతున్నారు. ఒక్కొక్కరి బయోమెట్రిక్ థంబ్ తీసుకోవడానికి చాలా సమయం పడుతోంది. దీంతో పలు చోట్ల తెల్లవారుజాము నుంచే వినియోగదారులు దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. ఈ నెలలో మూడు మాసాలకు సంబంధించి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. కేంద్రం ఆదేశాలతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ బియ్యం పంపిణీ చేస్తోంది. ఈ నెల 30 వరకు బియ్యం పంపిణీ చేస్తామని అధికారులు వెల్లడించారు.




## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
# జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

హైదరాబాద్: జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.



## యూపీఐ పేమెంట్స్‌కు పదేళ్లు పూర్తి..

### 49 శాతం వాటాతో భారతదే అగ్రస్థానం..!




**న్యూఢిల్లీ:** భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఇవాళ్టితో పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రియల్-టైమ్ చెల్లింపుల లావాదేవీల్లో ఏకంగా 49 శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని తెలిపింది. గణాంకాల ప్రకారం.. కేవలం 2026 జనవరి నెలలోనే యూపీఐ ద్వారా 21.70 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. వీటి విలువ రూ.28.33 లక్షల కోట్లు.

దేశంలోని మొత్తం రిటైల్ డిజిటల్ లావాదేవీల్లో 81 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. ప్రారంభమైన నాటి నుంచి లావాదేవీల పరిమాణంలో 12,000 రెట్లు, విలువలో 4,000 రెట్లకు పైగా వృద్ధిని యూపీఐ నమోదు చేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ సైతం యూపీఐని ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపుల వ్యవస్థగా అభివర్ణించింది. కేవలం లావాదేవీల సంఖ్యకే పరిమితం కాకుండా యూపీఐ సామాన్యుడి జీవితంలో కూడా భాగమైంది.

ఆటోరిక్షా డ్రైవర్ల నుంచి వీధి వ్యాపారులు, గ్రామీణ మార్కెట్ల వరకు యూపీఐ సేవలు విస్తరించాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య, అధికారిక, అనధికారిక ఆర్థిక వ్యవస్థల మధ్య అంతరాన్ని తగ్గించి, ఆర్థిక సమ్మిళితత్వానికి మార్గం వేసిందని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది. భారత యూపీఐ వ్యవస్థ పనితీరు, భద్రత, వేగాన్ని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ లాంటి అంతర్జాతీయ సంస్థలు ప్రశంసించాయి. ప్రస్తుతం యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్ సహా 8 దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యూపీఐ లైట్, యూపీఐ ఆటోపే, క్రెడిట్ ఆన్ యూపీఐ వంటి కొత్త సేవలను కూడా అందుబాటులోకి తెచ్చారు. దశాబ్ద కాలంలోనే దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ, నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలవడం గమనార్హం.

## ఢిల్లీలో పెట్రోల్ టూ-వీలర్లకు చెక్..

### 2028 నుంచి రిజిస్ట్రేషన్ల బంద్!



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యంపై పోరులో భాగంగా బీజేపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. నగరంలో పెట్రోల్ టూ-వీలర్ల వినియోగాన్ని దశలవారీగా తగ్గించే లక్ష్యంతో కొత్త ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పాలసీ ముసాయిదాను శనివారం విడుదల చేసింది. ఈ ముసాయిదా ప్రకారం.. 2028 ఏప్రిల్ 1 నుంచి దేశ రాజధానిలో కొత్త పెట్రోల్ టూ-వీలర్ల (బైకులు, స్కూటర్లు) రిజిస్ట్రేషన్లను పూర్తిగా నిలిపివేయనున్నారు. అంతకంటే ముందుగానే, 2027 జనవరి 1 నుంచే కొత్త పెట్రోల్ లేదా సీఎన్‌జీ ఆటో రిక్షాల రిజిస్ట్రేషన్లపై నిషేధం విధించనున్నారు. 2030 నాటికి ఢిల్లీని పూర్తిస్థాయి ఈవీ నగరంగా మార్చడమే లక్ష్యంగా ఈ ప్రణాళికను రూపొందించారు.

ప్రజలను ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ రాయితీలను ప్రకటించింది. మొదటి ఏడాదిలో ఈవీ టూ-వీలర్ కొనుగోలు చేసేవారికి రూ.30,000 వరకు సబ్సిడీ, రోడ్డు ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వనున్నారు. అలాగే, పాత పెట్రోల్ వాహనాన్ని తుక్కుగా మార్చి కొత్త ఈవీ కొంటే అదనంగా రూ.10,000 ప్రోత్సాహకం అందిస్తారు. ప్రతి ఈవీ డీలర్ వద్ద పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్ తప్పనిసరి చేయడంతో పాటు, ఇళ్ల వద్ద ఛార్జింగ్ పాయింట్ల కోసం సింగిల్ విండో విధానం తీసుకురానున్నారు.

ప్రస్తుతం ఇది ముసాయిదా దశలోనే ఉంది. ఈ పాలసీపై ప్రజల నుంచి అభిప్రాయాలను 2026 మే 1 వరకు స్వీకరించి, ఆ తర్వాత ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఢిల్లీలో శీతాకాలంలో పెరిగే వాయు కాలుష్యానికి వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలు 23 శాతం కారణమవుతున్నాయని అంచనా. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది.

## అమెరికాలోని యూట్యూబ్ ప్రీమియం యూజర్లకు షాక్..

### పెరిగిన సబ్‌స్క్రిప్షన్ ధరలు



**న్యూయార్క్:** ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ తన ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు స్ట్రీమింగ్ సంస్థలు తమ ధరలను పెంచుతున్న నేపథ్యంలో, యూట్యూబ్ కూడా అదే బాట పట్టింది. ఈ నిర్ణయంతో ప్రకటనలు లేకుండా వీడియోలు చూసేందుకు చెల్లించాల్సిన మొత్తం మరింత భారంగా మారనుంది.

అమెరికాలో యూట్యూబ్ ప్రీమియం ఇండివిడ్యువల్ ప్లాన్ ధరను 2 డాలర్లు పెంచి 13.99 డాలర్లకు (సుమారు రూ. 1,170) చేర్చింది. అదేవిధంగా, ఫ్యామిలీ ప్లాన్‌పై 5 డాలర్లు పెంచి 22.99 డాలర్లుగా (సుమారు రూ. 1,920) నిర్ణయించింది. ఈ పెంచిన ధరలు కొత్త, పాత సబ్‌స్క్రైబర్లందరికీ వర్తిస్తాయని కంపెనీ స్పష్టం చేసింది.

పెరుగుతున్న కంటెంట్ ఖర్చులు, సబ్‌స్క్రైబర్లకు మెరుగైన ఫీచర్లు అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ పేర్కొంది. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు ప్రీమియం సేవలను కూడా ఒక ముఖ్యమైన ఆదాయ వనరుగా మార్చుకోవాలని యూట్యూబ్ లక్ష్యంగా పెట్టుకుంది.

అయితే, టీవీ వీక్షకుల కోసం 90 సెకన్ల నిడివి గల స్కిప్ చేయలేని ప్రకటనలు తీసుకువస్తున్నారనే ప్రచారాన్ని యూట్యూబ్ ఖండించింది. అలాంటి ఆలోచన ఏదీ ప్రస్తుతం లేదని స్పష్టం చేసింది. నెట్‌ఫ్లిక్స్, డిస్నీ వంటి ప్రధాన స్ట్రీమింగ్ సేవలు కూడా ఇటీవలే తమ సబ్‌స్క్రిప్షన్ ఫీజులను పెంచాయి.

ప్రస్తుతానికి ఈ ధరల పెంపు అమెరికాకు మాత్రమే పరిమితం. భారత్ వంటి దేశాల్లోని ధరలపై కంపెనీ ఎలాంటి ప్రకటన చేయలేదు. 2024లో భారత్‌లో ధరలను సవరించినప్పటికీ, అమెరికాతో పోలిస్తే ఇక్కడ ప్లాన్‌ల ధరలు ఇంకా తక్కువగానే ఉన్నాయి. భవిష్యత్తులో ఇతర దేశాల్లోనూ ధరలు పెంచుతారా? లేదా? అనే విషయంపై యూజర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌పై.. చెన్నై సూ'పవర్ కింగ్స్' విజయం

**చెన్నై:** ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్ వేదికగా దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో దిల్లీ క్యాపిటల్స్ సరిగ్గా 20 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌటైంది. దిల్లీ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ (60; 38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), నిశాంక (41; 24 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) మాత్రమే రాణించారు. కేఎల్ రాహుల్ (18), సమీర్ రిజ్వీ (6), అక్షర్ పటేల్ (1), డేవిడ్ మిల్లర్ (17) బ్యాటింగ్‌లో విఫలమ్యారు. చెన్నై బౌలర్లలో జెమీ ఓవర్టన్ 4, అన్షుల్ కాంబోజ్ 3, ఖలీల్ అహ్మద్, గుర్జన్‌ప్రీత్ సింగ్, నూర్ అహ్మద్ తలో వికెట్ తీసుకున్నారు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో చెన్నైకి ఇదే తొలి విజయం.

అంతకు ముందు చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లలో సంజు శాంసన్ (115లి; 56 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీతో అలరించాడు. ఆయుష్ మాత్రే (59; 36 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్‌సెంచరీ సాధించాడు. రిటైర్ట్ ఔట్‌గా వెనుదిరిగాడు. శివమ్ దూబె 20లి పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రుతురాజ్ గైక్వాడ్ (15) బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. దిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ ఒక్కడే వికెట్ సాధించాడు.





చెపాక్‌లో శాంసన్ స్పెషల్ ఇన్నింగ్స్..

వరల్డ్ కప్ హీరోగా పసుపు జెర్సీతో తొలి సీజన్ ఆడుతున్న సంజూ శాంసన్ (ఝఅయబ ఝఎంశీఅ) తనపై వస్తున్న విమర్శలకు బ్యాట్‌తోనే బదులిచ్చాడు. పంతొమ్మిదో సీజన్ మూడు మ్యాచుల్లో నిరాశపరిచిన ఈ చిచ్చరపిడుగు శతకంతో గర్జించాడు. చెన్నై సూపర్ కింగ్స్(జూఖ) కంచుకోటైన చిదంబరం స్టేడియంలో స్పెషల్ ఇన్నింగ్స్ ఆడిన సంజూ సెంచరీతో అభిమానులను అలరించాడు. పవర్ ప్లేలో దంచేసి.. అర్ధ శతకంతో ఫామ్ చాటుకున్న ఈ డాషింగ్ బ్యాటర్ కసిదీరా ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను బాదేసి.. ఐపీఎల్‌లో నాలుగోసారి మూడంకెల స్కోర్‌తో మురిసిపోయాడు.

ఐపీఎల్‌లో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీ ధరించిన సంజూ శాంసన్ ఎట్టకేలకు తన ఎంపికపై న్యాయం చేశాడు. ట్రేడ్ డీల్‌లో తనను రూ.18 కోట్లకు కొనుకున్న చెన్నై యాజమాన్యం నమ్మకాన్ని నిలబెడుతూ శతక వందనం చేశాడు. మొదటి మూడు మ్యాచుల్లో 9, 7, 9 రన్స్‌తో నిరాశపరిచి.. విమర్శలపాలైన సంజూ ఈసారి తడబడలేదు.

భారీ స్కోర్ కొట్టాలనే ఒత్తిడిని బయటకు కనిపించనీయక.. ప్రపంచకప్‌లో మాదిరి తాపీగా బౌండరీలతో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి ఏ పొరపాటుకు తావివ్వని సంజూ 52 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఐపీఎల్‌లో అతడికిది నాలుగో వంద కావడం విశేషం.

2017లో తొలి సెంచరీ


టీ20 ఫార్మాట్‌కు పక్కాగా సరిపోయే సంజూ శాంసన్ శతకాల్లోనూ మొనగాడే. గతంలో మూడుసార్లు మూడంకెల స్కోర్ సాధించిన సంజూ తాజా శతకంతో నాలుగోసారి ఈ ఫీట్ నమోదు చేశాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీని రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్ జట్టుపై కొట్టాడు. 2017లో ఆర్పీఎస్ బౌలర్లపై విరుచుకుపడిన సంజూ 63 బంతుల్లోనే వంద బాదేశాడు.

అనంతరం 2019లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 55బంతుల్లో.. 2021లో పంజాబ్ కింగ్స్‌పై 63 బంతుల్లో శాంసన్ శతకం కొట్టేశాడు. ఈసారి ఢిల్లీ క్యాపిటిల్స్‌పై 52 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడీ చిచ్చరపిడుగు. తద్వారా మురళీ విజయ్ తర్వాత ఢిల్లీపై శతకం బాదిన రెండో చెన్నై ఆటగాడిగా సంజూ రికార్డు నెలకొల్పాడు. పీఎల్ శతక వీరుల జాబితాలో విరాట్ కోహ్లీ (ఎఱతీa ఖశీష్ట్రశ్రీఱ) అగ్రస్థానంలో ఉండగా.. శభ్‌మన్ గిల్, డేవిడ్ వార్నర్‌లు సైతం నాలుగేసి సెంచరీలతో అభిమానులను అలరించారు.

## పిల్లోడు కాదు పిడుగు..

### కేక పుట్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ

**గౌహతి:** ఇదేమీ చిన్నపిల్లల ఆటకాదు. 15 ఏళ్లే కదా అనుకుంటే పొరపాటే. ఐపీఎల్‌లో యువ సెన్సేషన్ .. వైభవ్ సూర్యవంశీ ఇరగదీస్తున్నాడు. భారీ షాట్లతో అలవోకగా మేటి బౌలర్లను ఆడేస్తున్నాడు. పిల్లవాడిని కాదు.. పిడుగునే అన్నట్లు విరుచుకుపడుతున్నాడు. టీ20 క్రికెట్ లీగ్‌లో ఓ కొత్త తరహా ఆటశైలికి తెరలేపుతున్నాడు. ఐపీఎల్‌లో భాగంగా బెంగుళూరుతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తన పవర్ స్ట్రోక్స్‌తో దుమ్మురేపాడు. బంతి ఎటు వేసినా.. దాన్ని బౌండరీ దాటించేశాడు. మేటి బౌలర్లను కూడా ఈజీగా ఆడేశాడు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా వేసిన తొలి బంతినే సిక్సర్ కొట్టాడు వైభవ్. ఇక ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లోనూ భువనేశ్వర్, హేజిల్‌వుడ్‌ను చాలా టెక్నిక్‌తో ఎదుర్కొన్నాడు. ఆరంభంలోనే భువనేశ్వర్ వేసిన యార్కర్‌ను చాలా సమయోచితంగా ఎదుర్కొన్నాడు. కేవలం హిట్టింగ్ మాత్రమే కాదు.. టెక్నికల్ గేమ్ కూడా తన వద్ద ఉందన్న రీతిలో బ్యాటింగ్ ప్రజెంట్ చేశాడు. ఇక ఆస్ట్రేలియా మేటి బౌలర్ హేజిల్‌వుడ్‌ను కూడా ఎదుర్కొన్న తీరు హర్షణీయమే. వాస్తవానికి గాయంతో గ్యాప్ తీసుకున్న హేజిల్‌వుడ్.. ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడాడు. జైస్వాల్‌ను అతను చాలా తెలివిగా ఔట్ చేశాడు. ఇక అదే తరహా బంతిని వైభవ్‌కు వేశాడు. కానీ సూర్యవంశీ మాత్రం తన ట్యాలెంట్ ఏంటో చూపించాడు.



వైభవ్ బ్యాక్‌లిఫ్ట్ హిట్టింగ్ ఓ ప్రత్యేక ఆర్ట్‌లా ఉంది. బ్యాట్‌ను లిఫ్ట్ చేయడమే కాదు.. రిస్ట్ కూడా అతను ఈజీగా తిప్పేస్తున్నాడు. ఇక బ్యాట్ ఫ్రీ ఫ్లోలా ముందుకెళ్తోంది. వాస్తవానికి ఈ టెక్నిక్‌తో సిక్సర్లు కొడుతుంటారు. కానీ వైభవ్ ఆ టెక్నిక్‌ని ఈజీగా వాడేస్తున్నాడు. వయసులో చిన్నవాడే అయినా.. అతను షాట్ కొడుతున్న తీరు టీమ్‌మేట్స్‌ను ఆశ్చర్యంలోకి నెట్టేస్తోంది. ఆర్సీబీతో మ్యాచ్‌లో సూర్యవంశీకి తోడుగా ధ్రువ్ జురెల్ కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సూర్యవంశీ షాట్ కొడుతున్నట్లు తీరు తనను ఆకట్టుకుంటోందని మ్యాచ్ తర్వాత ధ్రువ్ తెలిపాడు. అతన్ని చూస్తుంటే మనకేమీ అర్థం కాదు అని జురెల్ తెలిపాడు. మీ కండ్లను మీరే నమ్మలేరు, ఇది నిజం, ఎందుకంటే అసలు ఎలా ఆ బంతిని కొట్టాడో అర్థం కాదు, అదే వికెట్‌పై తాను ఆడుతున్నా, అలాంటి షాట్ మనం ఆడలేమని, వైభవ్ ట్యాలెంట్ మరో లెవల్‌లో ఉందని ధ్రువ్ తెలిపాడు.

## టీ20ల్లో బాబర్ ఆజం ప్రపంచ రికార్డ్..

### గేల్, కోహ్లీలను దాటేశాడు!

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజం టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 12,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో భాగంగా కరాచీలో జరిగిన మ్యాచ్‌లో పెషావర్ జల్మీ తరఫున ఆడుతూ బాబర్ ఈ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. ఈ ఘనతను సాధించడానికి బాబర్‌కు కేవలం 338 ఇన్నింగ్స్‌లు మాత్రమే అవసరం కావడం విశేషం.

ఇప్పటివరకు ఈ రికార్డు వెస్టిండీస్ దిగ్గజం, 'యూనివర్స్ బాస్' క్రిస్ గేల్ పేరిట ఉండేది. గేల్ 343 ఇన్నింగ్స్‌లలో 12,000 పరుగుల మార్కును చేరుకున్నాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 360 ఇన్నింగ్స్‌లతో ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు వారందరినీ వెనక్కి నెట్టి బాబర్ ఆజం అగ్రస్థానంలో నిలిచాడు. కాగా, టీ20 ఫార్మాట్‌లో 12,000 పరుగుల క్లబ్‌లో చేరిన రెండో పాకిస్థాన్ బ్యాటర్‌గా బాబర్ గుర్తింపు పొందాడు. సీనియర్ ఆటగాడు షోయబ్ మాలిక్ పాక్ తరఫున ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా ఉన్నాడు.

కరాచీ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ రికార్డు అందుకోవడానికి బాబర్‌కు కేవలం 13 పరుగులు అవసరం కాగా, జల్మీ ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లోనే దీనిని పూర్తి చేశాడు. ఈ



మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన బాబర్ కేవలం 51 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 87 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరో ఆటగాడు కుశాల్ మెండిస్‌తో కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 191 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. బాబర్ మెరుపులతో పెషావర్ జల్మీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 246 పరుగుల భారీ స్కోరు చేసింది.

అనంతరం 247 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో కరాచీ కింగ్స్ జట్టు చేతులెత్తేసింది. పెషావర్ బౌలర్ల ధాటికి కేవలం 87 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. పెషావర్ బౌలర్లు ఇఫ్తికార్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, సుఫియాన్ ముఖీమ్ తలో మూడు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

# అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్..

### సన్‌రైజర్స్‌పై భారీ టార్గెట్‌ను ఊదేసిన పంజాబ్

**చండీగఢ్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద కొనసాగుతోంది. న్యూ చండీగఢ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై పంజాబ్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కేవలం 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (69 నాటౌట్), ప్రియాన్ష్ ఆర్య (57), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (51) హాఫ్ సెంచరీలతో చెలరేగి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు.

భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్‌కు ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో పంజాబ్ గెలుపు సులువే అనిపించింది. అయితే, సన్‌రైజర్స్ బౌలర్ శివాంగ్ కుమార్ (3/33) ఒకే ఓవర్‌లో వీరిద్దరినీ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (33 బంతుల్లో 69 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తనదైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219



పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (28 బంతుల్లో 74) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (38)తో కలిసి తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరి దూకుడుతో సన్‌రైజర్స్ భారీ స్కోరు చేయగలిగినా, బౌలర్ల వైఫల్యంతో ఓటమి తప్పలేదు.

ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. డే/నైట్ మ్యాచ్‌లో 215కు పైగా పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన తొలి జట్టుగా నిలిచింది. ఈ భారీ ఛేదనతో పంజాబ్ జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు కాగా, మరోసారి బౌలింగ్‌లో విఫలమైన సన్‌రైజర్స్ కు నిరాశ తప్పలేదు.

MOVIE TIME

## స్వయంభు టీజర్‌కు భారీ స్పందన



టాకీస్: టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' ఏప్రిల్ 16న విడుదల కాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.

## ఓటీటీలోకి యూత్ మూవీ




టాకీస్: తమిళంలో ఘనవిజయం సాధించి, తెలుగులోనూ మంచి ఆదరణ పొందిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'యూత్' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా ఈ చిత్రం ఏప్రిల్ 16, 2026 నుంచి స్ట్రీమింగ్ కానుంది. కెన్ కరుణాస్ ఈ చిత్రంలో కథనాయకుడిగా నటించడంతో పాటు దర్శకత్వం వహించగా.. అనీషా అనిల్ కుమార్, మీనాక్షి దినేష్, ప్రియాన్షీ యాదవ్, సూరజ్ వెంజరమూడు, దేవదర్శిని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మార్చి 19న తమిళంలో, మార్చి 27న తెలుగులో థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది ఈ చిత్రం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక మధ్యతరగతి టీనేజర్ తన స్కూల్, కాలేజ్ రోజుల్లో ప్రేమ కోసం చేసే ప్రయత్నాలు, ఎదుర్కొన్న అవమానాలు మరియు బ్రేకప్స్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఒక యువకుడు తన జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాల నుండి ఎలా పరిణతి చెందాడు అనే అంశాన్ని దర్శకుడు వినోదాత్మకంగా, భావోద్వేగపూరితంగా తెరకెక్కించారు.




## ప్యారడైజ్ నుంచి కాయదు లోహర్ లుక్ విడుదల

టాకీస్: నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయదు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.

## 'డెకాయిట్' బాక్సాఫీస్ బ్లాస్ట్..



టాకీస్: కంటెంట్ ఆధారిత కథలతో ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'డెకాయిట్'. ఈ మూవీ విడుదలైన తొలి రోజే బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటింది. క్రిటిక్స్ నుంచి మిక్స్ రివ్యూలు వచ్చినప్పటికీ, ప్రేక్షకుల ఆదరణతో ఈ సినిమా ఓపెనింగ్ డే కలెక్షన్లలో మంచి ప్రదర్శన కనబరిచింది. ప్రేమకథ నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రానికి షానియల్ డియో దర్శకత్వం వహించగా, మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించారు. విడుదలైన మొదటి రోజే దేశీయ, విదేశీ మార్కెట్లలో గణనీయమైన వసూళ్లు రాబట్టి ట్రేడ్ వర్గాల దృష్టిని ఆకర్షించింది. ఇండియా బాక్సాఫీస్‌లో 'డెకాయిట్'కు మంచి ఓపెనింగ్ లభించింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సినిమా బలమైన కలెక్షన్లు సాధించింది. తెలుగు వెర్షన్ ద్వారా రూ.5.60 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. అయితే హిందీ మార్కెట్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. హిందీ వెర్షన్‌కు సుమారు రూ.90 లక్షల నెట్ మాత్రమే వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా ఇండియాలో తొలి రోజు నెట్ కలెక్షన్లు రూ.6.50 కోట్లు కాగా, గ్రాస్ కలెక్షన్లు రూ.7.57 కోట్లు నమోదయ్యాయి. ఇక దేశీయ మార్కెట్‌తో పాటు విదేశాల్లో కూడా 'డెకాయిట్' మంచి స్పందనను అందుకుంది.

## తమ్ముడు టైటిల్ కోసం నాగార్జున పెద్దమనసు




టాకీస్: సినీ పరిశ్రమలో సినిమా టైటిల్స్ మారడం, ఒకరి దగ్గరున్న టైటిల్ మరొకరు తీసుకోవడం చాలా సాధారణ విషయం. ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన టైటిల్‌ను అవసరమైతే రిక్వెస్ట్ ద్వారా లేదా పరస్పర అంగీకారంతో మార్పిడి చేసుకోవడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అలాంటి అరుదైన, ఆసక్తికర సంఘటనల్లో ఒకటి పవన్ కళ్యాణ్ మరియు నాగార్జున మధ్య జరిగిన 'తమ్ముడు' టైటిల్ వ్యవహారం. 'తొలిప్రేమ' భారీ విజయంతో పవన్ కళ్యాణ్ కెరీర్ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఆ వెంటనే దర్శకుడు అరుణ్ ప్రసాద్ తో కలిసి ఆయన చేసిన సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, పవన్‌ను యూత్ ఐకాన్‌గా మరింత బలపరిచింది. ముఖ్యంగా పాటలు, స్టైల్, యాక్షన్, కామెడీ అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'తమ్ముడు' అనే టైటిల్ మొదట నాగార్జున వద్దే ఉంది. ఆయన, హరికృష్ణ కలిసి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ప్లాన్ చేశారు. ఆ కథకు 'తమ్ముడు' అనే టైటిల్‌ను నిర్ణయించి ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ కూడా చేయించారు.

## 'జననాయగన్' లీక్ వ్యవస్థలో లోపం



టాకీస్: ప్రస్తుతం ఇండస్ట్రీలో 'జననాయగన్' లీక్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై అగ్రహీరోలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విడుదల కూడా కాకముందే సినిమా లీక్ కావడంతో అటు దర్శకనిర్మాతలు కూడా షాక్ అయ్యారు. వెంటనే పైరసీని ఆన్‌లైన్ నుంచి తొలగించాలని లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లీక్ అయిన సన్నివేశాలను షేర్ చేయడం కూడా చట్టపరమైన నేరమేనని ఎవరూ షేర్ చేయొద్దంటూ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రీలోని ప్రముఖులు దీనిపై వరుస పోస్టులు పెడుతున్నారు. సినిమా దురదృష్టవశాత్తూ లీక్ కావడం తననెంతో ఆందోళనకు గురి చేసిందని చిరంజీవి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో స్టార్ హీరో కమల్‌హాసన్ పోస్ట్ వైరల్‌గా మారింది. సెన్సార్ జాప్యం వల్లే సినిమా లీక్ అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. 'జననాయగన్ సినిమా లీక్ అవడం అనుకోకుండా జరిగిన విషయం కాదు. ఇది వ్యవస్థ వైఫల్య ఫలితం. దీని పనులు సకాలంలో జరిగిఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. సెన్సార్‌బోర్డులో జరిగిన విపరీతమైన జాప్యం పైరసీకి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. పైరసీ రాజకీయాలకు అతీతమైనది. అది కళపై, కళాకారుడి పైన చేసే దాడి. వందలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణుల కృషిని ప్రమాదంలో పడేస్తుంది. అలాగే మనం ప్రేమించే సినిమాను నిలబెడుతున్న వాళ్లపై, నిజాయతీగా పన్ను చెల్లిస్తున్న నిర్మాతలు, థియేటర్ యజమానులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. వ్యవస్థ విఫలమైనప్పుడు సినిమాను ఎవరు కాపాడతారు? విడుదల విషయంలో చట్టపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు విచారణ వేగవంతం చేయాలి.

## నెట్‌ఫ్లిక్స్‌లోకి ఉస్తాద్ భగత్ సింగ్




టాకీస్: పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ఏప్రిల్ 16 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. గతంలో దీనికి సంబంధించి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ తాజాగా నెట్‌ఫ్లిక్స్ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో పవన్‌కు జోడీగా రాశీఖన్నా, శ్రీలీల నటించారు. నల్లమలకు సమీపంలో ఓ గూడెం అది. అక్కడికి పాఠాలు బోధించేందుకు చంద్రశేఖర్ రావు (కె.ఎస్.రవికుమార్) అనే మాస్టారు వస్తారు. అక్కడి జనం కోసం తన జీతాన్ని, జీవితాన్ని అంకితం చేస్తాడు. కూలి పనులకు వెళ్లే పిల్లలు మళ్లీ చదువుల కోసం బడి బాట పట్టేలా చేస్తారు. ఆ ఊళ్లోనే పుట్టి పెరిగి అనాథగా ఉన్న చిన్నయ్యని చేరదీసి అతనికి సంరక్షకుడిగా మారి చదువు చెప్పిస్తాడు. ఆ కుర్రాడి భావాలు, అతనిలోని ఆవేశం గ్రహించి భగత్‌సింగ్ అని పేరు పెడతాడు. తన తండ్రిని ఉస్తాద్ అని పిలిచేవారని తన పూర్తి పేరును ఉస్తాద్ భగత్‌సింగ్ అని చెప్పకొంటాడు ఆ కుర్రాడు. ఆ తర్వాత సేవాగుణం ఉన్న మాస్టారు రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి అవుతారు. చిన్నప్పటి ఉస్తాద్ భగత్‌సింగ్ పెద్దయ్యాక ఏసీపీ (పవన్‌కల్యాణ్) అవుతాడు. ముఖ్యమంత్రి అయిన తన గురువుకు ఎప్పుడూ రక్షణగా ఉంటుంటాడు. అయితే అసాంఘిక శక్తులతో సంబంధాలున్న చెదలమర్రి నల్లనాగప్ప (పార్తిబన్) ముఖ్యమంత్రి పీఠంపై కన్నేస్తాడు. చంద్రశేఖర్‌రావుని అంతం చేయాలని పథకం రచిస్తాడు. మరి నల్లనాగప్పని ఏసీపీ ఉస్తాద్ భగత్‌సింగ్ ఎలా ఎదుర్కొన్నాడు? ఉస్తాద్ జీవితంలోకి వచ్చిన లీల (శ్రీలీల), శ్లోక (రాశీఖన్నా) ఎవరు అన్నది చిత్ర కథ.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.